COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 22 ఆగస్టు, 2022.

## అదనపు విద్యుత్ భారాలు ఆపాలి.
## విద్యుత్ రెగ్యులేటరీ బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌కు మార్చాలి.

**– సిపిఐ(యం) డిమాండ్**

ప్రజలపై అదనపు భారాలు మోపే విద్యుత్ పంపిణీ సంస్థల ప్రతిపాదనలను విద్యుత్ రెగ్యులేటరీ బోర్డు (విద్యుత్ నియంత్రణ మండలి) తిరస్కరించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయాన్ని తక్షణం ఆంధ్రప్రదేశ్‌కు మార్చాలని కోరుతున్నది.

2021–22 జనవరి నుండి మార్చి వరకు వినియోగించిన విద్యుత్‌కు ఫ్యూయెల్ & పవర్ పర్చేజ్ కాస్ట్ మేనేజిమెంట్ (ఎఫ్‌పిపిసిఎ) ప్రతిపాదనలపై బహిరంగ విచారణను సెప్టెంబర్ 7వ తేదీన హైదరాబాద్‌లో జరుపనున్నట్లు విద్యుత్ నియంత్రణ మండలి ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రానికి చెందిన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ప్రతినిధులను హైదరాబాద్‌కు రావాలనడం సరికాదు. రాష్ట్ర విభజన జరిగి 8 సంవత్సరాలు అవుతున్నా విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయం ఇంకా హైదరాబాద్‌లోనే కొనసాగడం అభ్యంతరకరం. వినియోగదారుల ప్రయోజనార్థం తక్షణమే మండలి కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌కు మార్చాలి. వీలైనంత ఎక్కువమంది పాల్గొనేలా బహిరంగ విచారణలను జరపాలి.

విద్యుత్ పంపిణీ సంస్థలు ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ఏదో ఒక రూపంలో ప్రజలపై మోపేందుకు కొత్తకొత్త దారులు వెతుకుతున్నాయి. విద్యుత్ శ్లాబులు మార్చడం, రాయితీలకు కోత విధించడం చాలక గతంలో వినియోగించిన విద్యుత్‌కు పదేపదే అదనపు చార్జీలు విధించడం పరిపాటిగా మారిపోయింది. ప్రజల్ని నిలువునా దోపిడీ చేసే ఇటువంటి విధానాలను విద్యుత్ నియంత్రణ మండలి నివారించాలి. తాజాగా చేసిన ఎఫ్‌పిపిసిఎ ప్రతిపాదనలను తిరస్కరించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి